
www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

శుక్రవారం 28.02.2025

**విలేఖరులు కావలెను**




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

- అభివృద్ధిలో దూసుకువెళ్తున్న తెలంగాణ
- ప్రపంచమంతా ఒప్పుకుంటుంది
- ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్న తీరులో నంబర్ వన్
- అన్ని రంగాల్లో తెలంగాణను మార్గదర్శి
- ఏడాది కాలంలోనే తెలంగాణ అంతర్జాతీయ, దేశీయ అత్యధిక పెట్టుబడులు
- హెచ్‌సీఎల్ టెక్స్ గ్లోబల్ డెలివరీ సెంటర్ ప్రారంభించిన సీఎం




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# తెలంగాణ రైజింగ్‌ను ఆపడం ఎవరితరం కాదు




**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణ రైజింగ్ ను ఆపడం ఎవరి తరం కాదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తెలంగా ణ, హైదరాబాద్ రైజింగ్ అని తాము చెప్పినప్పుడు మొదట్లో ఎవరూ నమ్మలేదని చెప్పారు. చాలామం ది సందేహాలు వ్యక్తం చేశారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలతో అన్ని పార్టీలు, వర్గాలు అంగీకరిస్తున్నాయని వెల్లడించారు. తెలం గాణ అభివృద్ధి విషయంలో దూసుకువెళ్తుందని ప్రపంచమంతా ఒప్పుకుంటుందన్నారు. భవిష్య త్తులు ఇది ఆగే ప్రసక్తే లేదన్నారు. గురువారం హైదరాబాద్ మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్స్ గ్లోబల్ డెలివరీ సెంటర్ ను ఐటీ శాఖ మంత్రి దుద్ది ళ్ల శ్రీధర్ బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం హైదరాబాద్, తెలంగాణ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా, రాష్ట్రంగా మారిందని చెప్పారు. హైదరాబాద్ పోటీ.. ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు నగరాలతో కాదన్నారు. ప్రపంచస్థాయి నగరాలతో తమ పోటీ అని వెల్లడిం చారు. కానీ ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్న తీరు నంబర్ వన్ గా నిలిచినప్పుడు, రాష్ట్రాన్ని డేటా సెంటర్ల హబ్‌గా, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్, స్కిల్ డెవలప్‌మెంట్, మాన్యుఫ్యాక్చ రింగ్, అగ్రి ప్రాసెసింగ్ రంగాల్లో తెలంగాణను మార్గదర్శిగా మార్చడంతో ఇప్పుడు అందరూ అంగీకరిస్తున్నారని చెప్పారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ అంతర్జాతీయ, దేశీయ అత్యధిక పెట్టుబడులను ఆకర్షించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ముందుగా అందిపుచ్చుకున్నా మన్నారు. పైగా రాష్ట్రంలో తక్కువ ద్రవ్యోల్బణాన్ని కాపాడుకున్నట్లు సీఎం వివరిచారు. తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ కలిగిన రాష్ట్రంగా మార్చుతామని చెప్పినప్పుడు కొందరు సాధ్యం కాదన్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేవలం దావోస్ లో జరిపిన రెండు వ్యాపార పర్యటనల్లో రూ. 40 వేల కోట్ల విలువైన ఒప్పందాలు, రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించా మన్నారు. ప్రపంచం లోనే అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ సంస్థల్లో ఒకటైన ఆమ్‌జెన్ ను హైదరాబాద్‌కు ఆహ్వానించినట్లు తెలిపారు. ప్రపంచంలోనే అత్తు త్తమ జీవ వైవిధ్య సదస్సుల్లో ఒకటైన బయో ఏషియా 2025ను విజయవంతంగా నిర్వహించా మన్నారు. ఇప్పుడు హెచ్‌సీఎల్ క్యాంపస్‌ను ప్రారంభిస్తున్నామని వివరించారు. 60 దేశాల్లో డిజిటల్, ఇంజనీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో 2.2 లక్షల మంది ఉద్యోగులతో కార్యక లాపాలు నిర్వహిస్తున్న హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ దేశ గౌరవాన్నిపెంచిందని చెప్పారు.

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి
- పదేళ్లలో బీఆర్ఎస్ నిధులు కేటాయించి ప్రాజెక్టు చేయలేకపోయింది
- ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై బీఆర్ఎస్ నేతలది ఓవరాక్షన్
- రాజకీయ లబ్ధి కోసమే హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి ఆరోపణలు
- గత ప్రభుత్వ హయాంలో ప్రమాదాలపై సమాధానం చెప్పాలి
- టీబీఎం మిషన్ ను కట్ చేసే ప్లాస్మా కట్టర్ చర్యలు మొదలు

# ఎస్ఎల్‌బీసీ సొరంగ పనులు మూడు నెలల్లో పునఃప్రారంభం

2లో



2
కలంజ్యోతి
శుక్రవారం 28.02.2025



## తండ్రి, సోదరుడి జ్ఞాపకార్థం
# డప్పుల వితరణ




**కలంజ్యోతి, రుద్రంగి :** స్వగ్రామానికి ఏదో ఒకసాయం చేయాలని ఉద్ధేశంతో రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన తాటికొండ గణేష్ తన తండ్రి తాటికొండ లింగయ్య, అన్న తాటికొండ మహేష్ జ్ఞాపకార్థంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు డప్పులను అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. గ్రామానికి ఏదో ఒక సహాయం చేయాలని ఉద్దేశంతోనే తాను డప్పులను వితరణ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య, తూము రవీందర్, లక్కాకుల నరేష్, చుక్కల వినోద్, దాసరి శేఖర్, నంచారి రాకేష్, చిడబోయిన మహేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగ పనులు
# మూడు నెలల్లో పునఃప్రారంభం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** వచ్చే మూడు నెలల్లో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల పున:ప్రారంభానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్పకూలిన ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తు లొడ్డుతోందని పునరుద్ఘాటించారు. సొరంగంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందన్నారు. మరో మూడు రోజుల్లోగా సహాయక చర్యలు పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న మంత్రి గురువారం అక్కడ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సహాయక చర్యల సందర్శనకు వచ్చి.. ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన బీఆర్ఎస్ నేతలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎల్బీసీ వద్ద ప్రకృతి విపత్తు జరగడానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి కూడా ప్రాజెక్టుకు సరైన నిధులు కేటాయించి పూర్తి చేయకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందన్నారు. వారి పాలనలో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే అసలు ఈ ప్రకృతి విపత్తు జరిగేది కాదన్నారు. కేవలం 9 కిలోమీటర్లు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి 30 టీఎంసీల కృష్ణా జలాలు గ్రావిటీ ద్వారా వచ్చి సుమారు 5 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు అందేదని గుర్తు చేశారు. రాజకీయ లబ్ధి కోసమే హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్ఎల్బీసీ సొరంగంలో పైనుంచి మట్టి దిబ్బలు కూలి ప్రమాద ఘటన జరిగిన ప్రదేశానికి ఎన్డీఆర్ఎఫ్ తో పాటు మరో 10 బృందాలు సమన్వయం చేస్తూ మరింత ముందుకు వెళుతున్నాయని చెప్పారు. టీబీటీ మిషన్ కట్ చేసి వాటిని తొలగించేందుకు దేశంలో అత్యాధునికమైన ప్లాస్మా కట్టర్ ద్వారా కట్ చేసే చర్యలు ప్రారంభించినట్లు వివరించారు.



# దరువు అంజన్న మాతృమూర్తికి నివాళి

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** కవి, గాయకులు, ఉస్మానియా విద్యార్థి నాయకుడు దరువు అంజన్న మాతృమూర్తి కమ్మరి లలిత రెండునెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో గాజుల రామారం డివిజన్ ద్వారాకనగర్ లో వారి నివాసంలో బుధవారం మృతి చెందారు. అంత క్రియల్లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, జర్నలిస్ట్ నాయకులు ఇస్మాయిల్, దరువు ఎల్లయ్య, వరంగల్ రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్ వై గిరి, కాళోజి టీవీ చైర్మన్ శ్రీనివాస్, ఆర్ టీవీ ఇంచార్జి ముషం శ్రీనివాస్, శివపల్లి రాజేశం, మోహన్ బైరాగి, తదితర కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు పలువురు మేధావులు అంతక్రియల్లో పాల్గొని పూల మాలలతో ఘన నివాళులర్పించారు.

### అంజన్నకు పరామర్శ

దరువు అంజన్న మాతృమూర్తి కమ్మరి లలితమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షుడు విరాహత్ అలీ అంజన్నను పరామర్శించి సానుభూతి తెలిపారు. అలీ వెంట మేడ్చల్ జిల్లా అధ్యక్షుల గడ్డమీది బాలరాజు, దయాకర్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్ ఉన్నారు.





# ఎన్జీవో సేవలు ప్రశంసనీయం

## పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** సూరారం కాలనీలోని స్థానిక బ్రెయిలీ భవన్లో ఓల్డ్ ఎన్జీవో డే ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం చాలా ఘనంగా జరిగింది. వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేక స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి. ఈ సమావేశాన్ని వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ అధ్యక్షులు అంజయ్య నిర్వహించగా ఉపాధ్యాయులు హనుమంతరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో 'పర్యావరణాన్ని కాపాడాలి.. ప్లాస్టిక్ ని నిర్మూలించాలని కోలా రవీందర్ భారత వికాస పరిషత్ నుంచి సందేశం అందించారు. విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్ నుంచి తాతాజీ పాల్గొని వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల్ని వివరించారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నుండి మీడియేటర్ గా వ్యవహరిస్తున్నటువంటి ఎల్ మాణిక్యరెడ్డి పాల్గొని సందేశం ఇచ్చారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ గౌడ్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి అని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ తరపున సరిత సత్యం పాల్గొని ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ ముత్తోజు వెంకటేశ్వర్లు పాల్గొని స్ఫూర్తివంతమైన ప్రసంగాన్ని చేశారు. చివరగా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి వందన సమర్పణ చేశారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబుల్ బెడ్ రూం ఇండ్లలో వెలసిన శివుణ్ణి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు డ్రైనేజీలు, ట్రాన్స్ ఫార్మర్ లు, సెప్టిక్ ట్యాంక్, నీళ్ళ సదుపాయం వివిధ అభివృద్ధి పనులను పట్టణ నాయకులతో కలిసి పరిశీలించి, పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అతిత్వరలోనే డబల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పన కృషి చేస్తున్నామన్నారు. జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.32 కోట్లు మంజూరు చేయగా అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు అడువాల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, క్యాదాసు నాగయ్య, మాజీ కౌన్సిలర్లు డిష్ జగన్, కూసరి అనిల్, పంబాల రాంకుమార్, ఓద్ది రామ్మోహన్రావు, దాసరి ప్రవీణ్, అల్లేగంగసాగర్, కూతురు రాజేష్, జుంబర్తి రాజకుమార్, పిట్ట ధర్మరాజు, గుర్రం రాము, తిరుమలయ్య, హైదర్ పల్లి జావేద్, అహమ్మద్, పోతునుక మహేష్, అయిల్నేని కోటేశ్వరరావు , ఫారుక్, రాము, సుంకే మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీతారెడ్డి

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలో ని సాధుల నగర గ్రామంలో గురువారం మహాశివరాత్రిపర్వదినాన్ని పురస్కరించుకొని మల్లన్న కేతమ్మ కల్యాణం కనుల పండువగా జరిగింది. కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజులు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, కోపరేట్ సొసైటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, సాదులనగర్ మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, సాదులనగర్ మాజీ వార్డు సభ్యులు వనరిగారి వీరేశం, బోయిన మొగులయ్య, గడ్డం రామరాజు, తలారి భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు శివశంకరరావు, కోపరేట్ సొసైటీ డైరెక్టర్ కృష్ణ, అజ్జు, సురేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కడల మల్లేశం, కడల కృష్ణ, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## శ్రీలక్ష్మీనరసింహస్వామి గుట్టపై శివరాత్రి ఉత్సవాలు

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం గుట్టపై బుధవారం ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గుడి నిర్మాణంలో పలుమార్లు తన దాతృత్వాన్ని చాటుకున్న ఎట్ల నరేందర్ రెడ్డిని సత్కరించారు. గుడి నిర్మాణం సమయంలో నీటి సప్లై చేయడానికి మోటార్ పైపులు, గర్భగుడిలోని టైల్స్ అందించడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులకు నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం నుంచే వేదమంత్రాలతో రుద్రహోమాలు, సాయంత్రం ఆలయానికి వచ్చిన భక్తులచే లింగాభిషేకాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. జాగారాలతో వచ్చినటువంటి భక్తులకు అల్పాహారాన్ని అందించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించడానికి ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలలో భాగంగా చిన్నారుల నాట్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఉప్పుల రఘుపతి, మండల అనిల్, గంధం నాగరాజు, హనుమాన్ల మల్లేశం, రాధారపు కుమారస్వామి, శివ, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నదానం.. గొప్పదానం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతు రెడ్డి

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** మహాశివరాత్రి సందర్భంగా గురువారం నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప ఉమామహేశ్వర స్వామి దేవాలయం, నల్ల పోచమ్మ దేవాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వాహించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రీతని శ్రీను, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.





## అల్లం బాలకిషోర్‌రెడ్డి ఆర్థికసాయం

**కలంజ్యోతి, గీసుకొండ :** మండలంలోని శాయంపేట గ్రామానికి సముద్రాల శ్రవణ్ ఇటీవల కోరుట్లలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రవణ్ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి, స్వప్నదేవి దంపతులు శ్రావణ్ చికిత్స నిమిత్తం రూ.20వేలు అందజేశారు. అలాగే.. మనుగొండ గ్రామానికి చెందిన కొల్లూరి కృష్ణస్వామి భార్య హైమావతి ఆరోగ్య పరిస్థితి బాగాలేక హైదరాబాద్ లోని టీఎక్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకుని వారిని పరామర్శించి, చికిత్సనిమిత్తం ఆర్థికసాయంగా రూ.15వేలను అల్లం స్వప్నదేవి అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు అల్లం మర్రెడ్డి, జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్, బొడిగె శోభన్ బాబు, కందికొండ రాజ్ కుమార్, సముద్రాల సతీష్, పోరండ్ల రాజు, చల్ల నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**కలంజ్యోతి, నిర్మల్ :** మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్ గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్మల్ జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ మందకొడిగా కొనసాగింది. జిల్లాలో 17,141 గ్రాడ్యుయేట్ ఓటర్లకు, 1966 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లకు 31 పోలింగ్ కేంద్రాలు నిర్మల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేశారు. ముధోల్ నియోజకవర్గంలో 15 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తన కార్యాలయంలో ఎప్పటికప్పుడు వెబ్ కాస్టింగ్ లో ఎన్నికల సరళిని పరిశీలిస్తూ అధికారులకు తగిన సూచనలు అందించారు. దాదాపు 56 మంది అభ్యర్థులు గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో పోటీ పడడంతో బ్యాలెట్ పేపర్ అందించడానికి పోలింగ్ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు దినపత్రిక సైజులో బ్యాలెట్ పేపర్ ముద్రించాల్సి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 20 శాతం కాగా, ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ 35 శాతంగా నమోదైంది. పోలింగ్ ముగిసే సమయానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 66 శాతం కాగా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ 81శాతం నమోదైంది. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ లోకేశ్వరం మండలంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీలు రాజేష్ మీనా, అవినాష్ కుమార్ నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**భీమదేవరపల్లిలో..**

**భీమదేవరపల్లి :** హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గురువారం జరిగిన శాసనమండలి పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జోనల్ ఇంచార్జి అగ్రికల్చర్ అధికారి పద్మ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన ఎన్నికల్లో 967 ఓట్లు, ఉపాధ్యాయుల ఓట్లు 45 పోలయ్యాయి. కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ రమేష్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, వంగర ఎస్సై దివ్య, కానిస్టేబుళ్లు ఉన్నారు.

**పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఏఎస్పీ..**

**కలంజ్యోతి, చందుర్తి/ రుద్రంగి :** పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల కోసం జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాలు ఏర్పాటు చేసి పోలింగ్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి , రుద్రంగి మండల కేంద్రాలలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో అధిక శాతం ఓట్లు పోలయ్యాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేయడానికి రుద్రంగి మండలకేంద్రంలో మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, మాజీ ఎంపీటీసీ చేప్యాల రవలిక సంజీవ్, మాజీ ఎంపీటీసీ రాజు నాయక్, బిఆర్ యస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, చేప్యాల గణేష్ చెందిన పట్టభద్రులు పోలింగ్ కేంద్రానికి వెళ్లి స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**చందుర్తిలో..**

చందుర్తి మండలంలోని 962 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి వుండగా 707 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కోగా 28 మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి ఓటు హక్కు కలిగి వుంటే 28 మంది ఉపాధ్యాయులు తమ ఓటును నచ్చిన వారికి వేసి రాజ్యాంగం కల్పించిన ఓటు విలువను కాపాడారు. పట్టద్రులు 73.49 శాతం, ఉపాధ్యాయులు 100 శాతం పోలింగ్ నమోదంది.

**రుద్రంగిలో..**

రుద్రంగి మండలంలో 392 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉండగా 315 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 18 మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగి ఉంటే 18 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టద్రులు 81.12శాతం, ఉపాధ్యాయులు 100శాతం పోలింగ్ నమోదంది.

**జగిత్యాలలో..**

**జగిత్యాల :** టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలంలో పట్టభద్రుల పోలింగ్ సాయంత్రం సమయానికి మెదక్నిజామాబాద్ కరీంనగర్ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ శాతం 70.42శాతం పోలింగ్ నమోదైంది. మెదక్నిజామాబాద్ కరీంనగర్ఆదిలాబాద్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ శాతం 91.90 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలలో పోలింగ్ కేంద్రాలను పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఎప్పటికప్పుడు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలవద్ద పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహించారు.

**ఓటు వేయడం మన బాధ్యత : కలెక్టర్ సత్య ప్రసాద్**

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా జగిత్యాల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 188లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.

**ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి..**

ఉమ్మడి కరీంనగర్ , మెదక్ , నిజామాబాద్ , ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురానిపేట్ స్కూల్ లో పోలింగ్ స్టేషన్ 192 లో ఓటు హక్కును. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినియోగించుకున్నారు.

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్...**

జగిత్యాల జిల్లా కేంద్రంలో పురాణీపేట్ హై స్కూల్ లో పోలింగ్ స్టేషన్ నం. 189 లో ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి భోగ శ్రావణి..**

పోలింగ్ స్టేషన్ నంబర్ 188 లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తన ఓటు హక్కును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్. భోగ శ్రావణీప్రవీణ్ వినియోగించుకున్నారు. వారి వెంట నాయకులు జున్ను రాజేందర్,తిట్ల అరుణ్,గంగరాజం, పుష్ప రెడ్డి, సింగం పద్మ,కవిత,తదితరులున్నారు.

**మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

ఉమ్మడి కరీంనగర్ , మెదక్ , నిజామాబాద్ , ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని SKNR జూనియర్ కాలేజ్ బాయ్స్ పోలింగ్ స్టేషన్ 198లో ఓటు హక్కును జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులందరూ కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

**మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్..**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ వినియోగించుకున్నారు.

**ఓటు హక్కును వినియోగించు కున్న డీఎస్పీ**

జగిత్యాల కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్ పోలింగ్ సెంటర్ లో జగిత్యాల డీఎస్పీ డి.రఘు చందర్ కుటుంబ సభ్యులతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 233 పోలింగ్ స్టేషన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఓటు హక్కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వినియోగించుకున్నారు.



















Cinema కలంజ్యోతి
శుక్రవారం 28.02.2025




### రజనీకాంత్ సినిమాలో

# పూజాహెగ్డే ఫస్ట్ లుక్

కన్నడ ముద్దుగుమ్మ పూజా హెగ్డేకు టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గినా... తమిళ్ లో మాత్రం వస్తున్నాయి. రజనీకాంత్, దర్శకుడు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తున్న 'కూలీ' చిత్రంలో ఆఫర్ కొట్టేసింది. ఈ సినిమాలో ఆమె ఓ ఐటెం సాంగ్ చేస్తోంది. పూజాహెగ్డే ఫస్ట్ లుక్ ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, శృతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మరోవైపు కోలీవుడ్ స్టార్ విజయ్ సరసన 'నాయగన్' సినిమాలో నటిస్తోంది.